ప్రశ్నించే గొంతుకులను ఆపలేరు

పాలకవీడు, జూన్21: ప్రభుత్వ విధానాలను ప్రశ్నిస్తే చేసే అక్రమ అరెస్ట్‌లతో ప్రశ్నించే గొంతుకులను ఆపలేరు అని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కిష్టిపాటి అంజిరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం కమలాపూర్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిపై అక్రమ కేసులు పెట్టడం అన్యాయమని, బీఆర్ఎస్ పార్టీ గుర్తుపై గెలిచి కాంగ్రెస్ పార్టీలోకి మారిన నాయకుల రాజీనామాల గురించి, ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాల అమలుపై పదే పదే ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న కౌశిక్‌రెడ్డిపై ఇప్పటికే ప్రభుత్వం అనేక కేసులు నమోదు చేసిందని తెలిపారు. కౌశిక్‌రెడ్డి తాజా అరెస్ట్ పూర్తిగా అక్రమమని తెలిపారు. బీఆర్ఎస్ నాయకులపై కేసులు పెట్టే శ్రద్ధ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేదానిపై పెట్టాలని కోరారు.

అన్నదాన సత్రం అభివృద్ధికి సహకరించాలి

మాట్లాడుతున్న సత్రం అధ్యక్షులు సామల వెంకటేశ్వర్‌రెడ్డి

మఠంపల్లి, జూన్ 21 : మండల పరిధిలోని మట్టపల్లి శ్రీలక్ష్మీ నరసింహస్వామి సన్నిధిలో ఉన్న రెడ్డి అన్నదాన సత్రం రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన రెడ్డి కులస్తుల కమిటీ సమావేశం శనివారం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా సత్రం అధ్యక్షులు సామల వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ సత్రంలో గోశాల నిర్మాణం కోసం షెడ్డు ఏర్పాటుకు దాతల సహకారం అందించాలన్నారు. నిత్య అన్నదానానికి ప్రతీ నెల 50కేజీల బియ్యం అందిస్తున్న అన్నపురెడ్డి వారి కుమారుడు గోపాల్‌రెడ్డికి కమిటీ తరుపున ధన్యవాదాలు తెలిపారు. ముత్యాలంపాడు వాస్తవ్యులు నరసింహారెడ్డి చెవ్వ వెంకటరెడ్డి వారి కుటుంబ సభ్యులు తొలి ఏకాదశి పండుగ వేడుకలలో సత్రంలో ఏర్పాట్లకు రూ.10,116/-లు విరాళం అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

26న సేవాలాల్ సేన రాష్ట్ర మహాసభ

కరపత్రం ఆవిష్కరిస్తున్న సేవాలాల్ సేన నాయకులు

మఠంపల్లి, జూన్ 21 : సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు భూక్య సంజీవ్‌నాయక్ తలపెట్టిన జూన్ 26 ఛలో హైద్రాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ మఠంపల్లి మండలంలో ఆసంఘం రాష్ట్ర ఇంచార్జి మాళోతు సైదానాయక్ శనివారం కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన నాయకులు బాలునాయక్, భూక్య పంతులునాయక్, గుగులోతు రామునాయక్,ధరావత్ కోటేష్‌నాయక్, సైదులునాయక్, రాజేష్‌నాయక్, లావూరి శ్రీనివాస్‌నాయక్, అజ్మీరానాయక్, భూక్య రామ్, సక్కునాయక్ తదితరులున్నారు.

పాఠశాల సమస్యలపై ఫిర్యాదుల పెట్టె ఏర్పాటు

ఆత్మకూర్.ఎస్, జూన్ 21 : మండల సామాజిక సేవా జేఏసీ ప్రతిపాదన మేరకు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు, తల్లిదండ్రులకు నమ్మకం కలిగించేలా మండల పరిధిలోని తుమ్మలపెన్‌పహాడ్ పాఠశాల ఉపాధ్యాయ బృందం పాఠశాల నిర్వహణ, విద్యార్థుల ఫలితాల పట్ల భరోసా కలిగించేందుకు శనివారం ఫిర్యాదుల పెట్టె ఏర్పాటు చేశారు. ఎలాంటి ఆటంకాలు లేకుండా పారదర్శకంగా విద్యార్తులకు స్వచ్ఛమైన విద్య ఫలితాలను అందించేందుకు ముందుకు వచ్చారు.

ముగిసిన రెవెన్యూ సదస్సులు

సూర్యాపేటటౌన్, జూన్ 21 : రెవెన్యూ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రభుత్వం చేపట్టిన భూ భారతి రెవిన్యూ సదస్సులు ముగిశాయని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 18రోజుల పాటు గ్రామాల్లో నిర్వహించిన భూ భారతి సదస్సులకు రైతులు, ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించిందన్నారు. జిల్లాలో 22మండలాల్లో 268గ్రామాల్లో జరిగిన రెవెన్యూ సదస్సులలో 44,741 దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని, దీనిలో ముఖ్యంగా మిస్సింగ్ సర్వే నెంబర్‌కు 9,032 ఇతరులకు 27,430 వచ్చాయని తెలిపారు. భూ సమస్యలున్న ప్రతి రైతు ఈ రెవెన్యూ సదస్సులో తమ దరఖాస్తులు అందజేశారని, దరఖాస్తుల పరిశీలన కొరకు శనివారం నుంచి ఆగస్టు 15వరకు అధికారులు గ్రామాలలో పర్యటించి సమస్యలు పరిష్కరిస్తారన్నారు.

ప్రభుత్వ పథకాలతో లబ్ధి పొందాలి

సూర్యాపేటటౌన్, జూన్ 21 : కేంద్ర ప్రభుత్వం గిరిజన సాధికారత కొరకు చేపడుతున్న భర్తీ అబా జనబాగిదారి అభియాన్ అవగాహన ప్రయోజన వందన శిబిరం జూలై 15వరకు గిరిజన గ్రామ పంచాయితీల్లో సమావేశమై కేంద్ర ప్రభుత్వ పథకాలపై గ్రామ పంచాయితీ కార్యదర్శి, అంగన్‌వాడీ టీచర్, వసతి గృహ సంక్షేమాధికారుల ద్వారా నిర్వహించే సర్వేకు ప్రజలు సహకరించి కేంద్ర ప్రభుత్వ పథకాలతో లబ్ధి పొందాలని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కె.శంకర్ శనివారం కోరారు.

ప్రభుత్వ వైఫల్యాలపై అవగాహన కలిగించాలి

మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్

కోదాడ రూరల్, జూన్ 21 : రాష్ట్ర ప్రభుత్వం పరిపాలన వైఫల్యాలపై గ్రామ, గ్రామాన ప్రజలకు అవగాహన కలిగించాలని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. శనివారం తన వివాహ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన అభినందన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 420 వాగ్దనాలు అమలు పరచేలా ప్రభుత్వంపై వత్తిడి తేవాలని అందుకు ప్రతి కార్యకర్త సిద్ధంగా ఉండాలని పిలుపు నిచ్చారు. అనంతరం నాయకులు ఆయనకు శాలువ కప్పి మిఠాయిలు తినిపించి సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి శెట్టి సురేష్ నాయుడు, మాజీ పీఏసీఎస్ చైర్మన్ ముత్తవరపు రమేష్, మాజీ మండల కోఆప్షన్ సభ్యులు ఎస్.కె.ఉద్దండు, మండల పార్టీ యూత్ అధ్యక్షులు అన్నెం వెంకట్‌రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు అన్నెం అంజిరెడ్డి, బాలే బోయిన వెంకటేశ్వర్లు, పార్టీ కార్యకర్తలు, సానిక ప్రజలు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్‌కు అభినందనలు తెలుపుతున్న మండల బీఆర్ఎస్ నాయకులు

లైసెన్స్ లేకుండా ఎరువులు విక్రయిస్తే చర్యలు

విత్తనాలను తనిఖీ చేస్తున్న జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీదర్ రెడ్డి, ఏవో జావిద్

జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్ రెడ్డి

నేరేడుచర్ల, జూన్ 21 : లైసెన్స్ లేకుండా ఎరువులు, విత్తనాలను విక్రయిస్తే వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సూర్యాపేట జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్‌రెడ్డి హెచ్చరించారు. శనివారం నేరేడుచర్ల మున్సిపాలిటీలో జయలక్ష్మీ ఫర్టిలైజర్స్ దుకాణాన్ని అకస్మికంగా తనిఖీ చేసి విత్తనాలు, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లైసెన్సు లేకుండా ఫెర్టిలైజర్స్ వ్యాపారం చేస్తే వారిపైన చర్యలు తీసుకుంటామని, తక్కువ ధరకు విత్తనాలు, ఎరువులు దొరుకుతున్నాయని లైసెన్సు లేని వారి వద్ద నుంచి కొనుగోలు చెయ్యవద్దని రైతులకు సూచించారు. దుకాణ యజమానులు కూడా తమకు వచ్చిన స్టాక్, అమ్మక వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేయాలన్నారు. రైతులు కొనుగోలు చేసిన ఎరువులు, విత్తనాలకు తప్పనిసరిగా రసీదు తీసుకుని భద్రంగా ఉంచుకోవాలన్నారు. ఒకవేళ కల్తీ ఎరువులు అమ్మినట్టయితే తమకు ఫిర్యాదు చేయాలని తెలిపారు. అప్పుడే రైతులకు న్యాయం చేసేందుకు అవకాశం ఉంటుందని, తగిన పరిహారం ఇప్పిస్తామన్నారు. ఆయన వెంట ఏవో జావిద్‌తో పాటు దుకాణ యజమాని పోలా విశ్వనాధం ఉన్నారు.

'స్థానిక' ఎన్నికల్లో లబ్ధికే రైతు భరోసా

అనంతగిరి, జూన్ 21 : స్థానిక సంస్థల్లో లబ్ధి పొందేందుకే హడావిడిగా రైతు భరోసా నిధులను కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేస్తున్నదని మండల బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గుగులోతు శ్రీనివాస్‌నాయక అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ తమ ఎన్నికల మ్యానిఫెస్టోలో రైతు భరోసాను ఎకరాకు రూ.15 వేలు ఇస్తామని చెప్పి రూ.12 వేల రూపాయలు విడుదల చేయడం సరికాదన్నారు. రైతు భరోసా పథకంను జూన్ 5 వరకు రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులకు వర్తించేలా కాకుండా ఆ గడువును ముందుకు పెంచాలన్నారు. ప్రభుత్వం ఖరీఫులో రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలని, నాణ్యమైన నిరంతర విద్యుత్‌ను రైతులకు అందించాలని ఆయన కోరారు.

యోగాను ప్రతి ఒక్కరు దినచర్యలో భాగం చేసుకోవాలి

కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేటటౌన్, జూన్ 21 : ఆరోగ్య వంతమైన సమాజం కోసం ప్రజలు తమ దినచర్యలో యోగాను భాగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ అన్నారు. శనివారం కలెక్టరేట్ ఆవరణలో నిర్వహించిన 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవంలో కలెక్టర్ ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. దైనందిన జీవితంలో ఎన్నో ఒడిదుడుకులు ఒత్తిడులతో ఇబ్బంది పడుతున్న ప్రజలకు యోగా సాధన ఉపశమనంలా ఉంటుందని, ప్రతి రోజు యోగా సాధన ద్వారా ఒత్తిడి దూరం అవుతుందన్నారు. ప్రజలు మానసిక ఒత్తిడి వల్ల బిపి, షుగర్, థైరాయిడ్, అస్తమా వంటి అనారోగ్య సమస్యలు ఎదుర్కొని సంపూర్ణ ఆరోగ్యంగా ఉండేలా నిత్యం యోగా, ధ్యానం చేయాలని సూచించారు.

పోలీసు కార్యాలయంలో..

అంతర్జాతీయ యోగా దినోత్సవం, డ్రగ్స్ నిర్మూలన అవగాహన కార్యక్రమాల్లో భాగంగా శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన యోగా వేడుకల్లో జిల్లా ఎస్పీ కె.నరసింహ పాల్గొని యోగా చేసి మాట్లాడారు. పోలీసు విధులంటే కఠినమైనవని సిబ్బందిలో భావన ఉందని, వత్తిడి లేకుండా పని చేస్తే ఎలాంటి విధులైనా ఆనందంగా చేయవచ్చని అలాంటి ఒత్తిడిని అదిగమించాలంటే యోగాతోనే సాధ్యమన్నారు. శాంతియుత సమాజ నిర్మాణంలో పోలీసులు నిత్యం కృషి చేస్తున్నారని సిబ్బంది సంక్షేమానికి ఎల్లప్పుడు కృషి చేస్తానని తెలిపారు.

యోగాతో ఆరోగ్యవంతమైన జీవనం

హుజూర్‌నగర్, జూన్ 21:యోగాతో ఆరోగ్యవంతమైన జీవనం లభిస్తుందని హుజూర్‌నగర్ సీఐ చరమందరాజు అన్నారు. శనివారం జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా పట్టణంలోని టౌన్‌హాల్‌లో పోలీసులతో ఏర్పాటు చేసిన యోగ శిబిరంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రస్తుత జీవన విధానంలో ఒత్తిడి అధిగమించడానికి యోగా సాధనంలా పని చేస్తుందన్నారు.

విద్యార్థులతో యోగాసనాలు చేయిస్తున్న యోగ గురువు

యోగా సాధకులతో కలసి యోగా వేడుకల్లో పాల్గొన్న కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

యోగాతో సాధనతో సంపూర్ణ ఆరోగ్యం

మునగాల, జూన్ 21 : యోగా సాధనతో సంపూర్ణ ఆరోగ్యం సాధించవచ్చని సీఐ రామకృష్ణారెడ్డి, ఏపీడీవో రమేష్ దీన్ దయాల్ పేర్కొన్నారు. శనివారం ప్రపంచ యోగా దినోత్సం సందర్భంగా మండల కేంద్రంలో పాటు మండల పరిధిలోని పలు గ్రామాలో అధికారులు యెగా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో యోగా అలవర్చుకోవాలని దీనివలన భౌతిక, శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత అభిస్తుందని అన్నారు.

జీవన శైలిలో భాగం కావాలి

పెన్‌పహాడ్, జూన్ 21 : ఆధునిక జీవనశైలిలో ప్రస్తుతం ప్రజలు అనేక మానసిక, శారీరక రుగ్మతలకు గురవుతున్నారని యోగా, ధ్యాన సాధన చేయడం ద్వారా వీటిని దూరం చేయవచ్చని ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రావు అన్నారు. మండల పరిధిలోని అనంతారం గ్రామంలో శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందరర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. నేటి బిజీ జీవితాల్లో మనిషి ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య ఒత్తిడని, దీంతో ప్రజలు రక రకాల జబ్బుల బారిన పడుతున్నారని వీటి నుంచి విముక్తి కోసం శాస్త్రీయ వైద్య విధానాలున్నాయని, యోగాను ప్రత్యామ్నాయ సాంప్రదాయ వైద్యంగా ప్రచారం చేస్తున్నారన్నారు.

పెన్షనర్స్ భవన్‌లో...

కోదాడటౌన్, జూన్ 21 : ప్రతి ఒక్కరూ యోగాను జీవితంలో ఒక భాగం చేసుకోవాలని యోగా గురువు వేనేపల్లి ప్రసాద్ అన్నారు. శనివారం 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని కోదాడ పట్టణంలోని పెన్షనర్స్ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెన్షనర్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యాక్షులు రావేళ్ల సీతారామయ్య పాల్గొని జ్యోతి ప్రజల్వన చేసి మాట్లాడారు. నేటి పోటీ ప్రపంచంలో ఉరుకుల, పరుగుల జీవితంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యానికి తగిన ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

గరిడేపల్లి,జూన్ 21 : యోగాతో సంపూర్ణ ఆరోగ్యమని మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆర్.సరోజ అన్నారు. శనివారం గరిడేపల్లి మండలం చిన్న గారకుంటతండా గ్రామ పంచాయితీ పరిదిలో అమృత్ సరోవర్ కింద గుర్తించిన చెరువు దగ్గర అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలను నిర్వహించారు. గరిడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల వైద్యాదికారి డా వి.నరేష్ ఆద్వర్యంలో యోగా డే నిర్వహించారు.

దక్కన్ ఫ్యాక్టరీ పాఠశాలలో..

పాలకవీడు, జూన్21: మండలం లోని భవానీపురంలో గల దక్కన్‌ఫ్యాక్టరీలో గల పాఠశాలలో శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవంను ఘనంగా జరుపుకొన్నారు. ఈ సంధర్భంగా ఆ సంస్థ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాసరాజు మాట్లాడుతూ యోగా ఫర్ ఆన్‌ఎర్త్ ,వన్ హెల్త్ నినాదంతో ప్రపంచ యోగా దినోత్సవాన్ని జరుపుకొన్నామని అన్నారు. అనంతరం పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన యోగాసనాలు పలువురిని అలరించాయి.

ఘనంగా యోగా దినోత్సవం

నూతనకల్, జూన్ 21 : అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను శనివారం మండలంలోని ఆయా పాఠశాలలో కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని పెదనేమిల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యోగా గురువు విద్యార్థులతో యోగాసనాలు చేయించారు. అనంతరం ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శివయ్య మాట్లాడుతూ యోగాతో మెరుగైన ఆరోగ్యం సిద్ధిస్తుందని యోగాను జీవితంలో భాగంగా చేసుకోవాలని ఆయన అన్నారు. ఆరోగ్యానికి మించిన సంపద లేదని, ప్రతి ఒక్కరూ నిత్యం యోగా చేసేందుకు సమయం కేటాయించాలని ఆయన అన్నారు.

దక్కన్‌ఫ్యాక్టరీ పాఠశాలలో యోగా దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు

ప్రభుత్వ కళాశాలలో ఆకస్మిక తనిఖీ

ఆకస్మిక తనిఖీ చేసిన డీఐఈఓ భానునాయక్

తుంగతుర్తి, జూన్ 21 : తుంగతుర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను శనివారం సూర్యాపేట డీఐఈఓ భానునాయక్ ఆకస్మికంగా సందర్శించి పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కళాశాలలోని అడ్మిషన్ వివరాలను అడిగి తెలుసుకుని అడ్మిషన్ పెరుగుదలకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అధ్యాపకులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాజమోహన్, కళాశాల అధ్యాపకులు పుల్లయ్య, భగత్ సింగ్, రాంబాబు, ప్రవీణ్, మధుకర్, నాగేశ్వరరావు, సంతోష్, అనిత తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ జీవితం భావి తరాలకు ఆదర్శం

ప్రొఫెసర్ జయశంకర్ సార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

తుంగతుర్తి, జూన్ 21 : ప్రొఫెసర్ జయశంకర్ జీవితం భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా ఉంటుందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. శనివారం తుంగతుర్తి మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జయశంకర్ 14వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. స్వరాష్ట్ర సాధన కోసం నిరంతరం కృషి చేసిన మహానీయుడు జయశంకర్ సార్ అని ఆయన తెలంగాణ రాష్ట్రానికి చేసిన త్యాగం మరువలేనిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్, మట్టిపల్లి వెంకట్, గోపగాని రమేష్, తడకమళ్ళ రవికుమార్, బొజ్జ సాయికిరణ్, కొండగాడుపుల వెంకటేష్, వెంకన్న, మధు పాల్గొన్నారు.

నేరేడుచర్లలో..

నేరేడుచర్ల, జూన్ 21 : తెలంగాణ సాధన పోరాట స్ఫూర్తి ప్రదాత ప్రొఫెసర్ జయశంకర్ సార్ వర్ధంతిని బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక చౌరస్తా వద్ద జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాల వేసి పలువురు నివాళులర్పించారు.

జయశంకర్ సార్‌కు నివాళి..

కోదాడ రూరల్, జూన్21 : తెలంగాణ దశ, దిశ నిర్ధేశికులు, సిద్దాంత కర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్‌సార్ వర్ధంతిని శనివారం కోదాడ బాలుర ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణకు జయశంకర్‌సార్ సేవలు, ఉద్యమానికి ఊపిర్లు ఊదిన సందర్భాలను వారు గుర్తు చేసుకున్నారు.

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో డీఈవో దిష్టిబొమ్మ దహనం

సూర్యాపేటటౌన్, జూన్ 21 : ప్రైవేట్, కార్పోరేట్ విద్యాసంస్థలకు కొమ్ము కాస్తున్నా డంటూ ఎస్ఎఫ్ఐ ఆ ధ్వర్యంలో సూర్యాపేట జిల్లా విద్యాధికారి దిష్టిబొమ్మను శనివారం స్థానిక 60 ఫీట్ల రోడ్‌లో దహనం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు దనియాకుల శ్రీకాంత్‌వర్మ మాట్లాడుతే సూర్యాపేట జిల్లాలో ప్రైవేట్, కార్పోరేట్ విద్యాసంస్థలు విచ్చలవిడిగా ఫీజుల దోపిడికి పాల్పడుతున్నారని వారిపై చర్యలు తీసుకోవడంలో విద్యాధికారి తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. రక రకాల పేర్లతో ఫీజులు దండుకుంటున్న ప్రైవేట్ పాఠశాలలకు సరైన సౌకర్యాలు, అనుమతులు లేవని ఈ విషయమై ఎన్నిమార్లు విన్నవించినా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో సమాధానం చెప్పాలన్నారు. లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు.

ఓపెన్ స్కూల్ అడ్మిషన్లు ప్రారంభం

గరిడేపల్లి,జూన్ 21 : తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో కనీస అర్హత ఉన్నవారు 10వ తరగతి, ఓపెన్ ఇంటర్ ఒకే ఏడాదిలో పూర్తి చేసే అవకాశం కల్పిస్తుందని ఓపెన్ స్కూల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గరిడేపల్లి కోఆర్డినేటర్ చత్రునాయక్ తెలిపారు. అర్హత అవకాశం ఉన్నవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివరాలకు 63049 49238 ఫోన్ నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

PLOT FOR SALE

★సాగర్ హైవే, విజయవాడ హైవేలలో తక్కువ ధరలో అపార్ట్‌మెంట్ ప్లాట్లు, Indp. ప్లాట్లు & ఓపెన్ ప్లాట్లు HMDA/DTCP అప్రూవల్ LRS గల ప్లాట్లు కలవు. 9603444402.
NT-331100

★రూ. 999/- లకే 1 గజం భూమి. మహాగని మొక్కలతో కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్ట్ NIMZ దగ్గరలో 10 సంవత్సరాలలో లక్షల్లో రాబడి, స్పాట్ రిజి।।, BT రోడ్. 8500664291.
NT-Prasad

★ఫ్యూచర్ సిటీ, 4th సిటీగా శ్రీశైలం హైవే మహేశ్వరం టౌన్, విప్రో సెజ్ దగ్గర ప్లాట్లు కలవు. నూతన వెంచర్ 100 గజాలు రూ. 10 లక్షలు, R1 జోన్. Cont: 8008091512.
NT-Prasad

డాక్యుమెంట్ పోయినది

★శ్రీరాముల లక్ష్మీనారాయణ, తండ్రి: లేట్ రామస్వామి, నివాసం: కొరటికల్ గ్రామం, ఆత్మకూర్ మండలం, యాదాద్రి-భువనగిరి జిల్లా అను నేను, మోత్కూర్ సబ్-రిజిస్ట్రార్ ఆఫీసులో రిజిస్ట్రేషన్ జరిగిన నా ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్ నెం. 1040/1996, తేది: 16-11-1996 ఉప్పల్ రింగ్ రోడ్ నుండి ఆత్మకూర్ గ్రామానికి బస్సులో ప్రయాణిస్తుండగా పోయినది. ఎవరికైనా దొరికితే సంప్రదించండి: 9550641860.
NT-347062

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన లతితో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available Minimum 4 Lines, Extra Line - Extra Amount 5% GST అదనం
సంప్రదించవలసిన చిరునామా:
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.
నల్లగొండ: 9182777625, 9182777635 | దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059 | సూర్యాపేట: 9182777630 | భువనగిరి: 9182777638
మిర్యాలగూడ: 9182777059 | కోదాడ: 9182777630 | చౌటుప్పల్: 9182777638

100 రోజుల ప్రణాళికపై అవగాహన ర్యాలీ

నేరేడుచర్ల మున్సిపాలిటీలో అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

నేరేడుచర్ల, జూన్ 21 : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మున్సిపాలిటీల్లో చేపట్టిన 100 రోజుల ప్రణాళికలో భాగంగా 20వ రోజు శనివారం పట్టణంలోని 1, 8 వార్డుల్లో అవగాహన ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా తడి, పొడి చెత్త వేరు చేయు విధానం, ఎరువుల తయారీ, డెంగ్యూ, మలేరియా వ్యాధులు వ్యాపించకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. నిరుపేద మహిళలను గుర్తించి సంఘాలను ఏర్పాటు చేయడానికి సర్వే నిర్వహించారు. అనంతరం ఆయా వార్డులలో మురుగు కాల్వను శుభ్రం చేయడంతో పాటు రహదారికి ఇరువైపుల ఉన్న పిచ్చి మొక్కలను తొలగించారు. డ్రైనేజీల్లో దోమలు వ్యాపించకుండా మందును పిచికారి చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది, ఆర్పీలు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు, అక్రమ దత్తత అరికట్టాలని పోస్టర్ ఆవిష్కరణ

నాగారం, జూన్ 21 : బాల్య వివాహాలు, అక్రమ దత్తత, బాల కార్మిక వ్యవస్థను అరికట్టాలని కోరుతూ నాగారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ బొమ్మగాని హర్షవర్ధన్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బాల్య వివాహాలు చేసుకుంటే ఆరోగ్య పరంగా అనేక అనర్థాలకు దారి తీస్తుందన్నారు. పిల్లలను దత్తత చట్టపరంగా దత్తత తీసుకోవాలని, బాల కార్మికులను పనిలో పెట్టుకోరాదని అన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య అధికారి మాలోతు బిచ్చునాయక్, హెచ్ఇ విమల, నాగరాజు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాల కేసులో నిందితుల అరెస్టు

సూర్యాపేటటౌన్, జూన్ 21 : ఈ నెల 9న ఆత్మకూర్.ఎస్ పోలీస్‌స్టేషన్‌లో నకిలీ విత్తనాల కేసులో పరారీలో ఉన్న ఇద్దరు నిందితులు ఆంధ్రప్రదేశ్ కర్నూలు జిల్లా పల్లిపాడుకు చెందిన మాగులూరి సాంబశివ రావు, చెవుల నర్సింహులును అరెస్టు చేసినట్లు డీఎస్పీ ప్రసన్నకుమార్ తెలిపారు. శనివారం స్థానిక డీఎస్పీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఈ నెల 9న ఆత్మకూర్.ఎస్ మండలం పాతర్లపహాడ్ బస్ స్టేజీ వద్ద సీసీఎస్, ఆత్మకూర్.ఎస్ పోలీసులు సంయుక్త వాహనాల తనిఖీలో అన